నేడు దీక్షాదివస్

దుండిగల్, నవంబర్ 28 : సమైక్య రాష్ట్ర సంకెళ్లను ఎదురించి, తల్లి తెలంగాణ విముక్తి కోసం ఆమరణ దీక్షతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చరిత్రను మలుపుతిప్పిన రోజైన నవంబర్ 29ని దీక్షాదివస్‌గా జరుపుకుందామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10 నుంచి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

విజయవంతం చేయండి..

బీఆర్ఎస్ నేత సతీశ్ అరోరా

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 28 : దుండిగల్‌లోని భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివస్ వేడుకలను విజయవంతం చేయాలని పార్టీ కోఆర్డినేటర్ సతీశ్ అరోరా కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా 2009 డిసెంబర్ 29న తెలంగాణ తెచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని, ఈ దీక్షతో తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందన్నారు. రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అదర్శవంతంగా అభివృద్ధిని సాధించారన్నారు. నాటి కేసీఆర్ పోరాటాన్ని గుర్తుచేసుకుంటూ... నేడు దీక్షా దివస్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు, ఉద్యమకారులు, మహిళా నేతలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే..

మియాపూర్ , నవంబర్ 28 : అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అసమాన పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని వివేకానందనగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులు పేర్కొన్నారు. నేటి తరం ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని వివేకానందనగర్ డివిజన్, ఆర్‌పీ కాలనీలో ఆయన విగ్రహానికి వారు పూ ల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.. సామాజిక వేత్తగా , ఉద్యమకారుడిగా, సంఘ సంస్కర్తగా వెనకబడిన కులాల పురోగతి కోసం ఎంతో పోరాడారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మాచర్ల భద్రయ్య, మధు, మల్లేశ్, కృష్ణ, యశ్వంత్, జగదీశ్ గౌడ్ , ప్రవీణ్, విక్రమ్, కిరణ్, విద్యాసాగర్, రవీంద్రరావు, రవి, శ్రీనివాస్, బద్రీ, లడ్డు, మాధవీరెడ్డి పాల్గొన్నారు.



వివేకానందనగర్ డివిజన్, ఆర్‌పీ కాలనీలో జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు, తదితరులు

సేవలు మరువలేనివి..

కేపీహెచ్‌బీ కాలనీ : సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ... మహిళల విద్య కోసం, అణగారిన వర్గాల హక్కులు, సాధికారిత కోసం, అంటరానితనాన్ని రూపుమాప డం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొల్లా శంకర్, ప్రసాద్, మో హన్, శ్రీనివాస్, శంకర్‌రావు, నవీన్, గోపి, సుబ్బు, గాలి అనిత, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

మహనీయుడు పూలే..

దుండిగల్ : అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కుత్బుల్లాపూర్ మండల సీఐటీయూ కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సూరారం డివిజన్ పరిధి, షాపూర్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భం గా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు దేవదానం, అంజయ్య, శ్రీనివాస్, గోపాల్, సిద్ధు, వజీర్, షఫీ, జావేద్, తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రేమ్‌కుమార్

షాపూర్‌నగర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నేతలు

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ..

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. గురువారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, డీ.పోచంపల్లిలోని మాజీ ఎంపీటీసీ సభ్యు లు తలారి యాదగిరి ముదిరాజ్ కుమారుడు తలారి మధుసూదన్ నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేశ్, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

– దుండిగల్,నవంబర్28

అయ్యప్ప స్వాములకు అన్న సమారాధన

ఆల్విన్ కాలనీ డివిజన్, సాయినగర్ వెస్ట్ కాలనీకి చెందిన శివరాజ్ గౌడ్ నివాసంలో గురువారం అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వాములను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, ప్రదీప్‌రెడ్డి, రామరాజు , దయాసాగర్, పరమేశ్, నవీన్‌రావు, గోపాల్‌రావు, భారత్ గౌడ్, రవి, పృథ్వీ , శివ పాల్గొన్నారు.

– మియాపూర్ , నవంబర్ 28

సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆవిష్కరణలు రావాలి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 28 : వాతావరణంలో మార్పు, వనరుల కొరత, కాలుష్యం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు కొత్త ఆవిష్కరణలు రావాలని వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి అన్నారు. గురువారం వర్సిటీ క్యాంపస్ కాలేజీలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ కెమికల్ సైన్సెస్ (ఆర్ఐసీఎస్-2024) అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, విభాగాధిపతి సత్యనారాయణలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలోచనల మార్పిడి, పరిచయాల నిర్మాణం, విద్యారంగంలో నవీనతకు సుస్థిరమైన చర్యలు అత్యంత అవసరమన్నారు. ఇలాంటి సదస్సులు సమష్టి సహకారానికి దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ రమాదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రమేశ్, లక్ష్మీ నారాయణ, అపర్ణ, సబిత, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ కళాశాలలో సదస్సు ప్రారంభోత్సవంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి , తదితరులు

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి : సీపీ అవినాష్ మహంతి

దుండిగల్, నవంబర్ 28 : పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగం పెంచి త్వరితగతిన పరిష్కరించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. గురువారం షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించిన బాలానగర్ జోన్ పోలీస్ అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరంలో రిపోర్టైన కేసులు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాటిల్లో ఎన్నికేసులు పరిష్కారమయ్యాయి, పెండింగ్ ఉన్న కేసులు ఎన్ని... ? వాటిని ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించిన ఆయన అందుకు కావాల్సిన దిశా నిర్దేశం చేశారు. అదే విధంగా వివిధ లాంగ్ పెండింగ్ కేసులకు సంబంధించి ఇతర ముఖ్యమైన కేసుల గురించి రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, సైబర్ క్రైమ్ డీసీపీ, ఓఎస్‌డీ డీసీపీ, బాలానగర్ ఏసీపీ, కూకట్‌పల్లి ఏసీపీతో పాటు 8 పోలీస్ స్టేషన్‌లకు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, డీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న సీపీ అవినాష్ మహంతి, తదితరులు

నేడు మేడ్చల్ జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్ల ఎంపిక

దుండిగల్,నవంబర్18 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో శుక్రవారం మేడ్చల్ జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్ల సెలక్షన్స్ జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చంద్రహాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్‌ముదిరాజు సమక్షంలో జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. సెలెక్షన్స్‌లో పాల్గొనదలచిన మహిళా కబడ్డీ క్రీడాకారులు 75కిలోలలోపు బరువు ఉండాలని, అర్హులైనవారు తమ ఆధార్ కార్డుతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు ఫోన్: 73967 49998లో సంప్రదించాలని కోరారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో డిసెంబర్ 12 నుంచి10 వరకు నిర్వహించే 71వ సీనియర్ మహిళల అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న కేఎం గౌరీశ్

కుత్బుల్లాపూర్, నవంబర్ 28: కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 61 మంది బాధితులకు మంజూరైన రూ.23 లక్షల విలువ చేసే చెక్కులను గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి వైద్య సేవలనైనా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రిలో మెరుగైన వైద్యాన్ని పొందవచ్చాన్నారు. దీనికి తోడు ఆసుపత్రిలో ఖర్చును భరించేందుకు సీఎంఆర్ఎఫ్ ప్రత్యేక నిధి ఓ వరం లాంటిదన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

యువ ఇంజినీర్లు సేవలను విస్తృతం చేయాలి

శేరిలింగంపల్లి, నవంబర్ 28: ఇంజినీరింగ్ సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణల అవశ్యకత ఏంతైన ఉందని, యువ ఇంజినీర్లు అ దిశగా తమ సేవలను విస్తృత పరచాల్సిన అవసరం ఉందని కలకత్తా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా వైస్ చైర్మన్ డాక్టర్ నూతన్ కుమార్ దాస్ అన్నారు. గురువారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'ఇంజినీరింగ్, సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణల అవశ్యకత'పై రెండురోజుల అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్ కోసం ఇంజినీరింగ్ సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణల అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నరేంద్రసింగ్, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావుతో పాటు ఇంజినీరింగ్ ప్రముఖులు గుణరాజు, నాగరాజు, డాక్టర్ చౌడే, డాక్టర్ సత్యనారా యణ, సూర్యప్రకాశ్, ఎస్ ఎన్‌రాజు, నాగభూషణ్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కొండాపూర్, నవంబర్28 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్ అన్నారు. గురువారం ఆయన కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. డివిజన్ వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. కార్పొరేటర్ వెంట కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

2.76 లక్షల నివాసాల్లో సర్వే పూర్తి

మియాపూర్ , నవంబర్ 28 : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సమగ్ర సర్వే కొనసాగుతున్నది. జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 3,39,779 నివాసాలకుగాను , 2,76,660 నివాసాల్లో సర్వే పూర్తయింది. ఇప్పటి వరకు జోన్ వ్యాప్తంగా 82 శాతం వరకు సర్వే పూర్తి కాగా గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని అధికారులు క్షేత్రసాయి సిబ్బందిని ఆదేశించారు. సర్వేతో పాటు ఇప్పటికే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను నాలుగు సర్కిళ్లలో ముమ్మరంగా చేపడుతున్నారు. పొరపాట్లు లేకుండా వివరాలను ఆన్‌లైన్ చేయాలని ఇప్పటికే జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి డీసీలను ఆదేశించారు. డీసీలు సైతం దగ్గరుండి ఆన్‌లైన్ నమోదును పర్యవేక్షిస్తున్నారు.

30న అంకితాభావ దినోత్సవం

మాదాపూర్, నవంబర్ 28: మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో ఈ నెల 30న అంకితాభావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు సారథ్యంలో జరిగే అంకితాభావ దినోత్సవానికి ముఖ్య అతిథిగా పూజ్య శ్రీ చాగంటి కోటేశ్వరరావు విచ్చేసి అన్నమయ్య సంకీర్తనలకు వ్యాఖ్యానం చేయనున్నారు. ఆత్మీయ అతిథిగా ప్రముఖ సినీ దర్శకులు రాజ్ నిడిమోరు, మంజు భార్గవి విచ్చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు, శోభరాజు శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి భక్తులను ఆద్యంతం అలరించనున్నారు. అనంతరం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయనున్నారు. వివరాలకు ఫోన్: 9848024042ను సంప్రదించగలరు.

మినీలారీ, ఆటో ఢీ..

జగద్గిరిగుట్ట, నవంబర్ 28 : షాపూర్‌నగర్ – జగద్గిరిగుట్ట రోడ్డులో గురువారం మధ్యాహ్నం మినీలారీ, చెత్తతరలించే ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. సంఘటనలో ఆటోడ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఇరుకుగా ఉన్న రోడ్డుకావడంతో తరచూ ట్రాఫిక్ , ప్రమాదాలు జరుగుతున్నాయి.

తుర్కచెరువులో అక్రమ కట్టడాల కూల్చివేత

దుండిగల్, నవంబర్ 28: హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్‌లోని తుర్కచెరువు(నిజాంతలాబ్) ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లలో వెలసిన నిర్మాణాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు. బాచుపల్లి మండలం, నిజాంపేట్‌లో ని తుర్కచెరువును బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించి, చెరువుకట్ట పక్క న, అదే సమయంలో ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లో ఏర్పాటు చేసిన షెడ్లు/నిర్మాణాలను తొలగించాలంటూ మున్సిపల్/రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గురువారం తహసీల్దార్ పూల్‌సింగ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్‌ఆలీ ఆధ్వర్యం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరేందర్‌రెడ్డి, భానుచందర్, మున్సిపాలిటీ టీపీఎస్ ప్రశాంతిలు తమ సిబ్బందితో కలిసి పలునిర్మాణాలను కూల్చివేశారు. తుర్క చెరువు కట్టను ఆ నుకుని ఏర్పాటు చేసిన ఐదు షెడ్లతో పాటు సర్వేనంబర్ 334లో ఓ కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాల ఎఫ్‌టీఎల్‌లో ఏర్పాటు చేసిన మరో ఐదు ఇండ్లను తొలగించారు.

తుర్కచెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలసిన నిర్మాణాలను తొలగించిన దృశ్యం

తల్లిదండ్రులను బాగా చూసుకుంటాం.. శంకరయ్య కుమారులు

దుండిగల్, నవంబర్ 28: దుండిగల్ గ్రామానికి చెందిన కొత్తపేట శంకరయ్య(94) దంపతుల సమస్యకు పరిష్కారం లభించింది. కొడుకులు ఇద్దరు ఆస్తి కోసం ఇబ్బందులకు గురిచేస్తూ తమను చంపాలని చూస్తున్నారని, కనీసం తిండి పెట్టడం తేదని, న్యాయం చేయాలని కోరుతూ వృద్ధ దంపతులు ఈనెల 24న హెచ్ఆర్‌సీఐ మేడ్చల్ జిల్లా విమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనికను కలిసి మొరపెట్టుకున్న విషయం విధితమే. దీంతో దారా మౌనిక ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని హెచ్ఆర్‌సీసీ హైదరాబాద్ విమెన్ పోర్ట్ ప్రెసిడెంట్ ప్రతినిధి సన, దుండిగల్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు , పురప్రముఖుల సమక్షంలో గురువారం సాయంత్రం చర్చించి వివాదాన్ని పరిష్కరించారు. శంకరయ్య దంపతులను జీవితాంతం బాగా చూసుకుంటామని వారి కొడుకులు కె.మల్లేశ్, నాగేశ్‌లు అంగీకరించారు.

కొత్తపేట శంకరయ్య సమస్య చర్చలో పాల్గొన్న హెచ్ఆర్‌సీసీ ప్రతినిధులు, పురప్రముఖులు

అక్రమ నిర్మాణాలను నియంత్రించడం మా పని కాదు

గాజులరామారం సర్కిల్ టీపీఎస్ తుల్జాసింగ్ దురుసు సమాధానం

దుండిగల్, నవంబర్ 28 : సర్కిల్ పరిధిలో జరిగే అక్రమ, అనుమతిలేని నిర్మాణాలను నివారించడం తమ పనికాదని సర్కిల్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అధికారి(టీపీఎస్) తుల్జాసింగ్ పేర్కొన్నారు. తాము కేవలం అక్రమ నిర్మాణదారులకు నోటీసులు మాత్రమే జారీ చేస్తామని, పైగా సిబ్బంది కొరత ఉందన్నారు. ఇటీవల అవినీతి ఆరోపణలతో గాజులరామారం సర్కిల్ కార్యాలయంలోని టౌన్‌ప్లానింగ్‌లో విధులు నిర్వహించే అసిస్టెంట్ సిటీప్లానర్, ఇద్దరు సెక్షన్ అధికారులను ప్రభుత్వం మూకుమ్మడిగా బదిలీ చేసిన నేపథ్యంలో తుల్జాసింగ్ నూతన టీపీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇక్కడ విధుల్లో చేరి నెల రోజులకు పైగా కావస్తున్నా సర్కిల్ పరిధిలో ఏ ఒక్క అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోలేదు సరికదా... మరింత పెరిగిపోయాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్కిల్ మొత్తంలో 120కి పైగా అనుమతులు లేని, అనుమతులకు మించి బహుళ అంతస్థు ల నిర్మాణాలను గుర్తించామని పేర్కొన్న ఆయనే వాటికి నోటీసులు అందజేశామన్నారు. ఇదే విషయమై ఆయనను వివరణ కోరగా.. అవును ఇద్దరం చేయాల్సిన పనిని ఒక్కడినే చేస్తున్నా...అయినా నేను విధుల్లో చేరేనాటికే సర్కిల్ పరిధిలో 120 అక్రమ/అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి నిర్మాణ దారులకు నోటీసులు జారీ చేశాం. అంతకంటే ఇంకా ఏం చేయాలంటూ ఎదురుప్రశ్నలు వేయడం గమనార్హం. అక్రమ నిర్మాణాలను సీజ్ చేయడం, కూల్చడం తనపని కాదని దురుసుగా సమాధానం ఇచ్చాడు. అధికారులు, సిబ్బంది అక్రమార్కులతో కుమ్మక్కు కావడం కారణంగానే అక్రమ నిర్మాణాలపై చర్యలకు వెనకడుగు వేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. అలా కాకుంటే మొత్తం 120 నిర్మాణాలకు నోటీసులు జారీ చేసిన ఇదే టీపీఎస్ అందులో కేవలం 7నిర్మాణాలను మాత్రమే ఎం దుకు సీజ్‌చేయాల్సి వచ్చిందో...? అదంతా జగమెరిగిన సత్యమే అంటున్నారు ప్రజలు. ఫలితంగా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జాతర మూడుపుప్పులు, ఆరు కాయలుగా కొనసాగుతుందని పేరొంటున్నారు. దీనిపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి.

గాజులరామారం డివిజన్, ఏరోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవనం

మౌలిక వసతుల కల్పనకు కృషి

అల్లాపూర్, నవంబర్ 28: స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ట్లు కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. గురువారం అల్లాపూర్ డివిజన్ పరిధి, న్యూ అల్లాపూర్‌లో రూ.20 లక్షల వ్యయంతో చేపడుతు న్న ఫంక్షన్‌హాల్ భవన నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన క మ్యూటీహాల్ నిర్మాణ పనులు పూర్తిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు ఇస్మాయిల్, నజీర్, మహ్మద్‌నూర్‌ఖాన్,ఖదీర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform to the public at large that A.P.State Financial Corporation has sanctioned a term loan of Rs.730.00 lakhs to **M/s. BSR Ventures** for carrying out interior fit-out works including installation of cinema equipment for multiplex theatre in 4th& 5th floors, TNR North City Mall & Multiplex, situated at Sy.No. 85 & 89, Suchitra Centre, Jeedimetla (V), Quthubullapur (M), Medchal-Malkajgiri District under Residential and Commercial Complexes Scheme. The firm is proposing to offer the following property towards Collateral Security for the above term loan and submitted relevant documents/title deeds with an intention to create equitable mortgage in favour of our Corporation.

SCHEDULE OF PROPERTY

Sri Burma Sheshu, S/o. Late Burma Sudharshan Rao is proposing to offer freehold interest in all that part and parcel of Triplex VILLA admeasuring 2865.00 Sq. fts., constructed on Plot No.7 along with land admeasuring 200 Sq.yds., in "SERENE COUNTY", covered by Sy.Nos.1,2,3 & 361 of Jeedimetla Village and Sy.No.54 of Pet Basheerabad Village, Both under Qutbullapur Mandal, Medchal–Malkajgiri District, together with buildings constructed/ to be constructed thereon. The property is bounded by North: Villa on Plot No.6, South: Villa on Plot No.8, East: Neighbours Land, West: 30' Wide Road.

The surety is claiming title to the above property by virtue of Regd. Gift Deed, Doc.No.29081/2024 dated 22.11.2024.

Therefore, public are hereby cautioned not to enter into any contracts / agreement with the above borrower / surety in respect of above property. If any person / Financial Institution / Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned.

Sd/-
SENIOR BRANCH MANAGER
RANGAREDDY (WEST) BRANCH
A.P.STATE FINANCIAL CORPORATION
5-9-194, Chirag Ali Lane, HYD – 500 001
Place: Hyderabad
Date: 28.11.2024